

పాఠ్య ప్రణాళిక



- ఉపాధ్యాయుని పేరు : కె. సురేష్
- విషయము : సాంఘిక శాస్త్రము
- తరగతి : 7 వ తరగతి
- పాఠ్యాంశము : 7.1 వివిధ రకాల పటాలను అర్థం చేసుకోవడం
- పాఠశాల పేరు : జి. ప. ఉ. పాఠశాల (బాలురు), శ్రీకాళహస్తి
- తేది : జూన్
- కాలం : 40 నిమిషాలు
- పీరియడ్లు : 5

క్ర. సం.	సోపానాలు	బోధనాభ్యసన ప్రక్రియ	మూల్యాంకన సాధనాలు	మూల్యాంకన ఆధారాలు
1	మేధోమధనం	*మొత్తం తరగతి కృత్యం:-* " వివిధ రకాల పటాలను అర్థం చేసుకోవడం " అనే పాఠ్యాంశం ఆధారంగా ఆలోచింప చేసే ప్రశ్నలు అడుగుతాను (కొన్ని పర్వతాల, కొండల, సముద్ర తీరాల, ఎడారుల చిత్ర పటాలను చూపిస్తూ) 1. ఈ చిత్రాలలో గల వాటిని గుర్తించగలరా? 2. పర్వతాల, కొండల, సముద్ర తీరాల, ఎడారుల మధ్య భేదాలు ఎందుకున్నాయి? 3. ఇవి ఆయా ప్రాంతాలలో నివసించే ప్రజల జీవితాలను ఎలా ప్రభావితం చేస్తాయి? పై ప్రశ్నలకు పిల్లలు చెప్పే సమాధానాలను నల్లబల్లపై వ్రాసి చెప్పబోయే పాఠ్యాంశాన్ని నల్లబల్లపై రాస్తాను.	 పరిశీలన 	 టీచర్ ప్లానర్
2	విషయ అవగాహన కోసం కృత్యాలు (చర్చనీయాంశాలు)	తరగతిలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా జట్లు చేస్తాను. ఒక జట్టులో 4లేదా 5 మంది ఉండేలా చూస్తాను. ఒక్కొక్క జట్టుకూ ఒక్కొక్క చర్చనీయాంశము కేటాయిస్తాను. 1. భారతదేశం – రాష్ట్రాలు – వాటి రాజధానులు 2. స్కేల్ – మ్యాపునందు దేశ సరిహద్దులు- రాష్ట్రాల సరిహద్దులు - వివరణ 3. భౌతిక పటాలు – భూమిమీద గల ఎత్తులను కొలవడం - 4. పటంలో ఎత్తులను చూపడం – కాంటూరు లేదా ఆకార రేఖలు - 5. సముద్రమట్టం	 జట్టుపని	పిల్లల డైరీ

<table>
<tr><th>క్ర. సం.</th><th>సోపానాలు</th><th>బోధనాభ్యసన ప్రక్రియ</th><th>మూల్యాంకన సాధనాలు</th><th>మూల్యాంకన ఆధారాలు</th></tr>
<tr>
<td>2</td>
<td>విషయ అవగాహన కోసం కృత్యాలు</td>
<td>
భావనలను నల్లబల్లపై రాయాలి. తరువాత ఎంపిక చేసిన ఈ విషయాలను (భావనలను) జట్లలో చర్చింప చేసి వారియొక్క వ్యక్తిగత నోట్ పుస్తకాలలో, ఈ ముఖ్యాంశాలకు చెందిన ప్రశ్నలను, వాటికి సమాధానాలను రాసుకొని జట్లవారీగా ప్రదర్శించాలి. జట్లవారీగా చెప్పిన సమాధానాలను నల్లబల్లపై రాసి, కీలక ప్రశ్నలకు విద్యార్థులు చెప్పిన సమాధానాలను పోల్చాలి.

- ❖ మెహర్ హైదరాబాదు నుండి భోపాల్ వెళ్ళింది. ఆమె ఏదిక్కుకు ప్రయాణం చేసింది?
- ❖ అశోక్ లక్నోనుండి చెన్నై వెళ్ళారు. ఆయన ఏదిక్కుకు వెళ్ళారు?
- ❖ రెజినా ముంబైనుండి భువనేశ్వర్ వెళ్ళింది. ఆమె ఏవైపుకు వెళ్ళింది?
- ❖ వెప్రచు కోహిమా నుండి జైపూర్ వెళ్ళాడు. ఆయన ఏ దిక్కుకు ప్రయాణించాడు?
</td>
<td>


చిత్రం-1.6 నింపూరు గ్రామం - ఎత్తు

అట్లాసు
గ్లోబు
మ్యాపులు
చార్టులు
ప్రాజెక్టులు
పరిశీలన
</td>
<td>
టీచర్ ప్లానర్

</td>
</tr>
<tr>
<td>3</td>
<td>పాఠ్యాంశాన్ని చదవడం – ప్రశ్నించడం ప్రతిస్పందించడం</td>
<td>
విద్యార్థులు అందురూ వ్యక్తిగతంగా క్షుణ్ణంగా చదవమని చెప్పి అర్థంకాని పదాలను నోట్ పుస్తకంలో రాసుకోమనాలి. తరువాత వారు వ్రాసుకున్న కష్టమైన అర్థంకాని పదాలను విద్యార్థులచే చెప్పించే ప్రయత్నం చేస్తాను, పిల్లలు చెప్పిన సమాధానం సరికాకపోతే నేను వివరిస్తాను.

- ❖ గుడి సముద్రమట్టానికి ఎన్ని మీటర్ల ఎత్తులో ఉంది?
- ❖ కొండ పై భాగం సముద్ర మట్టానికి ఎన్ని మీటర్ల ఎత్తులో ఉంది?
- ❖ హైదరాబాదు ఎత్తు ఎంత?
- ❖ కాంటూరు రేఖలు అనగానేమి?
- ❖ నింపూరు గ్రామం ఎన్ని మీటర్ల ఎత్తులో ఉంది?
- ❖ గుడి ఎన్ని మీటర్ల ఎత్తులో ఉంది?
- ❖ 0 మీటర్ల ఎత్తులో ఏమి ఉంది?
</td>
<td>


జట్టుపని



</td>
<td>


వ. సంఖ్య	స్థలం ఎత్తు	రంగు
1)	హైదరాబాదు _______ నుంచి _______ మీటర్ల ఎత్తు మధ్యన ఉన్నది.	
2)	విశాఖపట్టణం _______ నుంచి _______ మీటర్ల ఎత్తు వరకు.	
3)	ఖమ్మం _______ నుంచి _______ మీటర్ల ఎత్తు వరకు.	
4)	చిత్తూరు _______ నుంచి _______ మీటర్ల ఎత్తు వరకు.	
5)	కర్నూలు _______ నుంచి _______ మీటర్ల ఎత్తు వరకు.	
6)	నెల్లూరు _______ నుంచి _______ మీటర్ల ఎత్తు వరకు.	

ఇటువంటి ప్రశ్నలు కొన్ని తయారుచేసి మీతోటి విద్యార్థులకు ఇవ్వండి.

పిల్లల డైరీ

పాఠ్యపుస్తకములు
ప్రామాణిక గ్రంథాలు
వార్తా పత్రికలు
స్క్రాప్ బుక్స్
జీవిత చరిత్రలు
ఇతర గ్రంథాలు
</td>
</tr>
</table>

<table>
<tr><th>క్ర. సం.</th><th>సోపానాలు</th><th>బోధనాభ్యసన ప్రక్రియ</th><th>మూల్యాంకన సాధనాలు</th><th>మూల్యాంకన ఆధారాలు</th></tr>
<tr><td>3</td><td>పాఠ్యాంశాన్ని చదవడం – ప్రశ్నించడం ప్రతిస్పందించడం</td><td>❖ పటంలోని రంగులను దేనికి ఉపయోగిస్తున్నారో చెప్పగలరా?
❖ సముద్రమట్టం, పీఠభూమి, భౌతిక పటాలు, సరిహద్దులు, ఎడారి, సతత హరితారణ్యాలు మొదలగు పదాలకు అర్థాలను వివరిస్తాను.</td><td>పరిశీలన</td><td>పోర్టు పోలియోలు</td></tr>
<tr><td>4</td><td>సమకాలీన అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించడం</td><td>ప్రస్తుతం మన పాఠ్యాంశానికి సంబంధించిన సమకాలీన అంశాలపై అనుబంధ ప్రశ్నలు పిల్లలచేత అడగ నివ్వాలి. లేదా ఈ సామర్థ్యాన్ని విద్యార్థులలో సాధించడానికి కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వివరిస్తాను. చర్చిస్తాను. అవి సమకాలీన అంశాలను ప్రతిబింబించాలి.
❖ మీరెప్పుడైనా సముద్రాన్ని సందర్శించారా?
❖ సముద్రాల వల్ల ఉపయోగాలేవి?
❖ పటాల వల్ల ఉపయోగాలేవి?
❖ పాఠశాలకు అట్లాసును తీసుకువచ్చి మీ గ్రామాన్ని గుర్తించండి.
❖ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సరిహద్దును గీయండి.
❖ పటంలో ఇచ్చిన స్కేలు సహాయంతో రెండు ప్రదేశాల మధ్య దూరాన్ని కొలిచి తెలపండి.</td><td>

జట్టు కృత్యాలు</td><td>
పిల్లల డైరీ</td></tr>
<tr><td>5</td><td>విషయావగాహన సమాచార నైపుణ్యాలు</td><td>విద్యార్థులను జట్టుగా చేస్తాను. “మీ అభ్యసనను మెరుగుపరుచుకోండి.” అనే అంశం క్రింద విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన ప్రశ్నలపై చర్చింప చేయాలి.
<table><tr><th>క్ర.సం</th><th>బిందువు గుర్తు</th><th>రేఖ గుర్తు</th><th>ప్రదేశం గుర్తు</th></tr><tr><td>1</td><td>గుడి</td><td>నది</td><td>ఆటస్థలం</td></tr><tr><td>2</td><td></td><td></td><td></td></tr><tr><td>3</td><td></td><td></td><td></td></tr></table>
❖ సేకరణ – నమోదు – విశ్లేషణ – నిర్ధారణ – ఇందులో విద్యార్థులు ఒకరి అభిప్రాయాలను మరొకరు పంచుకోవాలి.</td><td>జట్టు కృత్యాలు

ఇంటి పని</td><td>సంఘటన రచన
</td></tr>
</table>

<table>
<tr><th>క్ర. సం.</th><th>సోపానాలు</th><th>బోధనాభ్యసన ప్రక్రియ</th><th>మూల్యాంకన సాధనాలు</th><th>మూల్యాంకన ఆధారాలు</th></tr>
<tr><td>6</td><td>పట నైపుణ్యాలు
ప్రాజెక్టు పని
ప్రశంస
సునిశితత్వం</td><td>❖ విద్యార్థులను జట్లుగా చేసి జట్లలో గుర్తింపచేయడం, చర్చింపచేయడం.
❖ మీ నివాసం రైల్వే స్టేషన్ కు దగ్గర అయితే అక్కడ పెట్టిన బోర్డు ఆధారంగా ఆ ప్రాంత ఎత్తును గుర్తించండి. ఆ ఎత్తును మీ నోటు పుస్తకంలో రాసుకోండి.
❖ మీ గ్రామం చిత్రాన్ని గీచి రంగులను వేయండి.
❖ పటాలే లేకుంటే మన పరిస్థితి ఎలా ఉంటుంది?</td><td>పరిశీలన
</td><td>పిల్లల ప్రాజెక్టులు

</td></tr>
<tr><td>7</td><td>మైండ్ మ్యాపింగ్</td><td>ఇలా విద్యార్థులు తాము నేర్చుకున్న భావనలకు సంబంధించిన మైండ్ మ్యాపింగ్ ద్వారా స్వయంగా పరీక్షించుకుంటారు. నల్లబల్లపై విద్యార్థులచే చేయిస్తాను. అలాగే విషయావగాహన, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, పట నైపుణ్యాలు, ప్రాజెక్టుపని, ప్రశంసకు సంబంధించిన ప్రశ్నలు పిల్లల నోట్ బుక్స్ లో వ్రాయిస్తాను.


వీటి మధ్య నిజ దూరాల్ని కొలవండి</td><td><table><tr><th></th><th>వివరాలు</th><th></th></tr><tr><td>1.</td><td>దేశ సరిహద్దు</td><td> </td></tr><tr><td>2 .</td><td>రాష్ట్రాల సరిహద్దు</td><td> </td></tr></table>
పరిశీలన</td><td>పిల్లల నోటుపుస్తకాలు

</td></tr>
<tr><td>8</td><td>సామర్థ్యాల వారీగా పిల్లల ప్రగతి నమోదు</td><td>పాఠం పూర్తి అయిన వెంటనే విద్యా ప్రమాణాల ఆధారంగా విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తాను. పిల్లల స్థాయిని రిజిస్టర్ లో నమోదు చేస్తాను. స్థాయిని బట్టి 'సి' గ్రూపు వారికి తగిన కృత్యాలు తిరిగి కల్పించి 'ఎ' గ్రూపుకు వచ్చేటట్లు చూస్తాను.</td><td>నమోదు పత్రాలు

</td><td>పిల్లల నోట్ పుస్తకాలు
</td></tr>
</table>

కీలక పదాలు





1. **గుర్తులు** :- ఏదైనా భౌతిక వస్తువును పటం మీద చూపించడానికి వాడే చిహ్నాలు.
2. **భౌతిక పటం** :- పర్వతాలు, పీఠభూములు, మైదానాలు, నదులు మొదలగు విషయాలను భౌతిక విషయాలను చూపే మ్యాపులు.
3. **కాంటూరు రేఖలు** :- మ్యాపునందు సమానమయిన ఎత్తుగల ప్రాంతాలను కలుపుతూ గీసే రేఖలు

ఉపాధ్యాయుని సంతకం ప్రధానోపాధ్యాయుని సంతకం సందర్శకుల సంతకం

నోట్స్